ప్రజాశక్తి

మంగళవారం 13 ఆగస్టు 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

స్థానిక బరిలో టిడిపి

◆ అభ్యర్థిగా బైరా దిలీప్ చక్రవర్తి ◆ నేడే నామినేషన్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలోకి టిడిపి దూకింది. నిన్న మొన్నటి వరకూ అభ్యర్థిని నిలపాలా ? వద్దా ? అన్న అంశంపై తర్జనభర్జనలు పడ్డ ఆ పార్టీ సోమవారానికి ఓ నిర్ణయానికి వచ్చింది. పారిశ్రామికవేత్త బైరా దిలీప్ చక్రవర్తిని పార్టీ అభ్యర్థిగా దాదాపు ఖరారు చేసినట్టు తెలిసింది. ఈ ఉప ఎన్నికలో అభ్యర్థిని నిలబెట్టడంలో వైసిపి తొలి నుంచీ ముందు చూపుతో వ్యవహరించింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేరును ప్రకటించడం, నామినేషన్ కూడా వేయడం చకచకా జరిగిపోయాయి. మంగళవారం నామినేషన్ల సమర్పణకు చివరితేదీ కావడంతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పలు కసరత్తుల అనంతరం బైరా ఫౌండేషన్ అధినేత, అనకాపల్లికి చెందిన దిలీప్ చక్రవర్తిని ఖరారు చేసినట్టు తెలిసింది. గత ఎన్నికల సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ స్థానాన్ని ఆశించిన బైరా ఆ ప్రాంతంలో పలు సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు కొంత చేరువయ్యారు. అనూహ్యంగా అనకాపల్లికి బిజెపి తరపున ఎంపీ అభ్యర్థిగా సిఎం రమేష్‌ను కూటమి అభ్యర్థిగా ప్రకటించాక బైరా దిలీప్ ఛాన్స్ మిస్ అయ్యిందన్నది తెలిసిందే. ఇదిలా ఉండగా మంగళవారం బైరా దిలీప్ చక్రవర్తి నామినేషన్ వేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

బైరా దిలీప్ చక్రవర్తి

సరిపడా బలం లేకపోయినా..

2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ఎంపిటిసి, జెడ్‌పిటిసి, కార్పొరేటర్ స్థానాలను దక్కించుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వీరి ఓట్లే కీలకం కానుండడంతో వైసిపి ధీమాగానే ఉంది. మొత్తంగా ఎంపిటిసి, జెడ్‌పిటిసి, కార్పొరేటర్ల ఓట్లన్నీ కలిపితే ఉమ్మడి విశాఖ జిల్లాలో 838 మేర ఉన్నాయి. వీటిలో 530కి పైగా ఓట్లు వైసిపికి ఉన్నాయి. సుమారు 300 ఓట్లు తేడా వైసిపికి, టిడిపికి మధ్య ఉంది. అయితే 2024 ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడంతో చంద్రబాబు ఈ ఎమ్మెల్సీ ఎన్నికపై దృష్టిసారించారు. పార్టీగా ఓట్లు సరిపడా లేకపోయినా సరే అనేక మంది ప్రజాప్రతినిధులు వైసిపి నుంచి కూటమి పార్టీల్లోకి వచ్చే అవకాశాలున్నాయన్న సంకేతాలను కింది స్థాయి నాయకులు ఆయనకు అందజేశారు. బొత్స కాపు సామాజిక తరగతి కాబట్టి బైరా దిలీప్ చక్రవర్తి ధీటైన అభ్యర్థి కాగలరని చంద్రబాబు భావిస్తున్నారు. వాస్తవానికి బైరా దిలీప్ చక్రవర్తి తొలినుంచీ ఎమ్మెల్సీ పదవిపై సుముఖంగా లేరు. తాజా పరిణామాల నేపథ్యంలో సోమవారం సాయంత్రం సూచన ప్రాయంగా ఎంఎల్‌సి స్థానం విషయమై పోటీకి అంగీకారం తెలిపినట్లు సమాచారం.

వేర్వేరు శిబిరాల్లో ప్రజాప్రతినిధులు

స్థానిక ఓటర్లకు ఇప్పటికే వైసిపి, టిడిపి కూటమి వేర్వేరుగా శిబిరాలు నిర్వహిస్తున్నాయి. గండి బాబ్జీ, పీలా గోవింద్ ఇద్దరికీ ఎంఎల్‌సి పదవిపై ఆశ ఉన్నా రూ.కోట్లు ఖర్చుపెట్టాల్సి రావడం, చివర నిమిషం వరకూ మిగతా 2లో..

పోర్టు డిప్యూటీ ఛైర్మన్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

28 నుంచి పోర్టులో నిరవధిక సమ్మె

పోర్టు డిప్యూటీ ఛైర్మన్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ పోర్టులోనున్న అన్ని కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఎన్‌సిసి పిలుపుమేరకు ఈ నెల 28న లేదా ఆ తరువాత ఎప్పుడైనా డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మెకు దిగనున్నట్టు పోర్టులోని అన్ని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు. సోమవారం పోర్టు డిప్యూటీ ఛైర్మన్‌కు వారు ఉమ్మడిగా సమ్మె నోటీసులు అందజేశారు. సమ్మె నోటీస్‌తో పాటు పలు డిమాండ్లను పేర్కొంటూ వినతిపత్రం కూడా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 జనవరి నుండి షరతులు లేని కొత్త వేతన ఒప్పందం చేయాలని కోరారు. బోనస్ బకాయిలను, కొత్త బోనస్‌ను వెంటనే చెల్లించాలని, నేషనల్ ఎసెట్స్ మానిటైజేషన్ పైపులైన్ (ఎన్ఎఎంపి) పథకం కింద మేజర్ పోర్టుల బెర్తులు, ఆస్తుల అమ్మకాన్ని ఉపసంహరించాలని కోరారు. పోర్టుల్లో టెక్నికల్, ఆపరేషనల్, మినిస్ట్రీయల్ అన్ని ఎంట్రీ లెవెల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగులను, అధికారులను నియమించే 2023 నవంబర్ 27 నాటి మంత్రిత్వ శాఖ ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిపిపి పద్ధతిలో పోర్టు హాస్పిటల్‌లను నడిపే అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు మిగతా 2లో..

ల్యాండ్ సీలింగ్ పట్టాలను పునరుద్ధరించాలి

▶ వార్త 8లో..

విశాఖ ఉక్కు ఊపిరి తీయాలనుకోవడం దుర్మార్గం

▶ వార్త 2లో..

మోసపూరిత బడ్జెట్

▶ వార్త 5లో..

ఉత్తరాంధ్ర రైల్వే ప్రాజెక్టులు తక్షణమే చేపట్టాలి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర రైల్వే ప్రాజెక్టులను తక్షణమే చేపట్టాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏడు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగేలా 24,657 కోట్ల రూపాయలుతో 800 కిలోమీటర్ల మేర 8 నూతన రైల్వే లైన్ల ప్రాజెక్టులు నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మాత్రం ఎటువంటి కేటాయింపులూ చేయలేదని తెలిపారు. చీపురుపల్లి, రాజాం, పాలకొండ, సీతంపేట, పర్లాకిమిడి, బొబ్బిలి ప్రాంతాలను అనుసంధానం చేస్తూ రైల్వే లైన్లు నిర్మించాలని దీర్ఘకాలికంగా ఉత్తరాంధ్ర ప్రజలు కోరుతున్నారన్నారు. అవి సాకారమైతే ఈ ప్రాంత గ్రామీణ, గిరిజన ప్రజలకు రైలు రవాణా సదుపాయం అత్యంత అందుబాటులో ఉంటుందని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా పెరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామిక గ్రోత్ సెంటర్లు, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పత్తులకు రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చి అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. గత బడ్జెట్లోనే ఈ నూతన లైన్ నిర్మాణ ప్రాజెక్టుకు ఆమోదం లభించి, నిర్మాణ పనులు చేపడతారని ఈ ప్రాంత ప్రజలు ఆశించారన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు కూడా అందుకు సంకేతాలు ఇచ్చారన్నారు. అయినా నేటికీ ఒకడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో వెనుకబడిన ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. బిజెపి నాయకత్వంలోని కేంద్ర ఎన్‌డిఎ ప్రభుత్వం దీనిని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, నేటికీ ఆ హామీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేయడం తగదన్నారు. నేటికీ ఈ ప్రాంతంపై మిగతా 2లో..

డిసెంబర్ 15న నేవీ మారథాన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైజాగ్ నేవీ మారథాన్‌ను డిసెంబర్ 15న నిర్వహించనున్నట్టు వైజాగ్ నేవీ మారథాన్ రేస్ డైరెక్టర్ కమాండర్ ప్రదీప్ పటేల్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం డాల్ఫిన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైజాగ్ నేవీ మారథాన్ 9వ ఎడిషన్‌కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. విశాఖ నగరం రన్నింగ్, సరికొత్త క్రీడా ప్రపంచం దిశగా దూసుకు వెళ్లాలనే లక్ష్యంతో ఈ మారథాన్ నిర్వహిస్తున్నామన్నారు. 2014 నుంచీ దీన్ని చేపడుతున్నట్టు తెలిపారు. 9వ ఎడిషన్ వైజాగ్ నేవీ మారథాన్‌లో పాల్గొనాలనుకునేవారు vizagnavymarathon.runలో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 15 నుంచి అధికారికంగా ప్రారంభమవుతుందని తెలిపారు. మారథాన్‌లో పాల్గొనే వారి సంఖ్య క్రమేపీ పెరుగుతోందన్నారు. మొదటి ఎడిషన్ 1800 మందితో ఆరంభమవగా ఆ సంఖ్య ఎనిమిదో ఎడిషన్‌కు వచ్చేసరికి 12 వేలకు చేరిందన్నారు. ఈ ఏడాది మారథాన్ కేటగిరీలకు సంబంధించి 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్, 21 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్ల మారథాన్‌లు ఉంటాయన్నారు. ఈ ఏడాది 20 వేల మంది పాల్గొనే అవకాశముందన్నారు. 18-35 ఏళ్లు, 35-55 ఏళ్ల వారిని రెండు విభాగాలలో మహిళలు, పురుషుల కింద రెండు కేటగిరీలుగా విభజించి మారథాన్ చేపడతామన్నారు. విశాఖలోని పలు స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు రూపొందించిన టీ షర్టులను రన్నర్‌లకు అందించనున్నట్టు తెలిపారు. జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వయస్సుల వారి ఆరోగ్య పరిరక్షణ, స్నేహ భావం పెంపొందించేందుకు ఈ మారథాన్ ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో రేస్ డైరెక్టర్ టిఆర్ఎస్.కుమార్, నేవీ డిఫెన్స్ పిఆర్ఒ కెప్టెన్ సిజి.రాజు, ఐఎన్ఎస్ కళింగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విక.తివారీ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు, కమిషనర్ సంపత్ కుమార్

మొదటి పేజీ తరువాయి..

స్థానిక బరిలో టిడిపి

అధిష్టానం తేల్చకపోవడంతో వెనకడుగు వేసినట్లు తెలుస్తోంది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ఆర్థికంగా పెద్ద హైరానా పడాల్సిన అవసరం ఉండదని, సహజ సిద్ధంగానే కూటమి వైపు వైసిపి ప్రజాప్రతినిధులు ఆకర్షితులౌతారని టిడిపి నేతలు చెబుతున్నారు.

ఉత్తరాంధ్ర రైల్వే ప్రాజెక్టులు తక్షణమే చేపట్టాలి

వివక్షత కొనసాగుతోందని తెలిపారు. తక్షణమే ఈ నూతన రైల్వే ప్రాజెక్టును చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌ను ప్రకటించిందని, సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ దీని నిర్మాణం ప్రారంభం కాలేదని అన్నారు. నిర్మాణానికి కావలసిన 52 ఎకరాల భూమిని గత వైసిపి ప్రభుత్వం కేటాయించలేదన్న నెపం మోపి ప్రాజెక్ట్ నిర్మాణం చేయలేదన్నారు. భూమిని కేటాయించామని నాటి ప్రభుత్వం ప్రకటించినా, నిర్మాణానికి ఒత్తిడి చేయలేదన్నారు. సంవత్సరానికి సుమారు రూ.8 వేల కోట్ల ఆదాయం సమకూరుస్తున్న కీలకమైన వాల్తేరు డివిజన్‌ను ఇక్కడ కొనసాగించకుండా ఒడిశాకు తరలించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటోందని తెలిపారు. కేంద్రంలో ఎన్‌డిఎ, రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలో ఉన్నాయని.. 52 ఎకరాల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వాల్తేరు డివిజన్‌ను ఇక్కడే కొనసాగించి ప్రత్యేక రైల్వే జోన్ నిర్మాణ పనులను చిత్తశుద్ధితో తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు.

కొత్తవలస, అరకు డబుల్ లైన్, దీనిలోని సుమారు 22 టన్నెల్ల నిర్మాణ పనులు నత్తనడకగా జరుగుతున్నాయన్నారు. బొర్రా గుహల నుండి కొత్తవలస వరకు సింగిల్ లైన్‌పైనే ప్రజాప్రయాణ రైళ్లు, సరుకు రవాణా వ్యాగన్లు నడుస్తున్నాయని, దీని వల్ల రైలు ప్రయాణం ఆలస్యం జరిగి ప్రయాణికులు కష్టాలు పడుతున్నారని తెలిపారు. ఐరన్ ఓర్, బొగ్గు వంటి ముడి సరుకులు సకాలంలో సరఫరాకాక స్టీల్‌ప్లాంటు, తదితర పరిశ్రమలు నష్టపోతున్నాయని గుర్తు చేశారు. వర్షాలకు కొండ చరియలు విరిగి పడితే రోజుల తరబడి రవాణా పూర్తిగా నిలిచిపోతోందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకూ సమప్రాధాన్యతనిచ్చి వెనుకబడిన ప్రాంతాలు, ప్రజలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టడం రాజ్యాంగ ఫెడరల్ స్ఫూర్తికే విరుద్ధమని తెలిపారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీలు ఇస్తున్న ఆక్సిజన్‌తోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నడుస్తోందన్నారు. రాష్ట్రం, ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర పట్ల కేంద్ర వివక్షతపై టిడిపి కూటమి స్పందించాలని, ఉత్తరాంధ్ర రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం తక్షణమే చేపట్టేందుకు ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు.

28 నుంచి పోర్టులో నిరవధిక సమ్మె

చేయాలన్నారు. 2004 జనవరి ఒకటి తరువాత ఉద్యోగాల్లో చేరిన వారికి ఎన్‌పిఎస్‌ని రద్దుచేసి, సిపిఎస్ (పెన్షన్) పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఎన్‌పిఎస్‌లో నమోదు చేసుకొని మరణించిన ఉద్యోగులకు గ్రాండ్ ఫ్యామిలీ పెన్షన్ అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు, సౌకర్యాల్లో కాంట్రాక్టర్లు విఫలమైతే ప్రిన్సిపాల్ ఎంప్లాయిర్ అయిన పోర్టుల ఛైర్మన్‌లు బాధ్యత వహించాలన్నారు. ఐపిసిలో కొత్తగా ప్రవేశపెట్టిన 3 క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు వివిఎస్.పద్మనాభరాజు, కె.సత్యనారాయణ, లక్ష్మణరావు, రామాలింగేశ్వరరావు, బి.జగన్, ఎఐటియుసి నాయకులు బిసిహెచ్.మసేన్, పోతన, హెచ్‌ఎంఎస్ నాయకులు మంగయ్య నాయుడు, అంజి, ఐఎఫ్‌టియు నాయకులు ఎన్.కనకారావు, ఐఎన్‌టియుసి నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

కెజిహెచ్‌లో చిన్నారి క్షేమం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అల్లు సునీత, అల్లు విష్ణుమూర్తి వారి ముద్దుల చిన్నారితో సురక్షితంగా ఉన్నారని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు. గత జూన్ 18న బిడ్డను రక్షించుకునేందుకు తండ్రి భుజాలపై ఆక్సిజన్ సిలిండర్ మోసుకువెళ్లిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ ఘటనలో బిడ్డను కాపాడి సురక్షితంగా 56 రోజుల తర్వాత తల్లి, తండ్రికి సోమవారం అప్పగించారు. కార్యక్రమంలో కెజిహెచ్ ఆర్‌ఎంఒ డాక్టర్ ధవళ భాస్కరరావు పాల్గొన్నారు.

కెజిహెచ్‌లో వార్డులను పరిశీలించిన పోలీసులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరంలో చిన్న పిల్లలను అపహరించి అమ్మకాలు చేస్తున్న సంఘటన వెలుగు చూసిన నేపథ్యంలో వన్ టౌన్ సిఐ భాస్కరరావుతో పాటు కెజిహెచ్ సెక్యూరిటీ వింగ్ ఇన్‌ఛార్జి బలరాం తదితరులు సోమవారం కెజిహెచ్‌లోని అన్ని వార్డులను, ప్రాంతాలను పరిశీలించారు. ఎన్ని చోట్ల సిసి కెమెరాలు ఉన్నాయి, అదనంగా ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలి అనే అంశంపై చర్చించారు. భద్రతకు పెద్దపీట వేయాలని సూచించారు.

చికెన్ పాక్స్, షింగిల్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చికెన్ పాక్స్, షింగిల్స్ (సర్పి) పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్లాస్ కో స్మిత్లైన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ జిఎస్‌కె నూతన ప్రచార కార్యక్రమాన్ని విశాఖ బీచ్ రోడ్‌లోని గేట్ వే హోటల్‌లో నిర్వహించింది. జిఎస్‌కె ప్రతినిధి, పేషెంట్ ఎంపవర్‌మెంట్ హెడ్ విగ్యేతా అగర్వాల్ పాల్గొన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు అవలంబించాల్సిన పద్ధతులను వివరించారు.

విశాఖ ఉక్కు ఊపిరి తీయాలనుకోవడం దుర్మార్గం

ప్రజాశక్తి - ఉక్కునగరం : రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర వహించడమే కాకుండా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఊపిరి తీసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నడం దుర్మార్గమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్లు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1278వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను నాడు కేంద్రమేమీ ఉదారంగా ఇవ్వలేదని, ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాలు, బలిదానాల ద్వారా వచ్చిందని గుర్తుచేశారు. తెలుగు ప్రజల ఆకాంక్ష ఉక్కు పరిశ్రమ అని అన్నారు. దీన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నించే శక్తులను ఐక్య పోరాటాలతో తిప్పికొడతామని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కును కాపాడలేని పాలకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. ప్లాంటు ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉక్కు యాజమాన్యం తీరుతో కార్మికులు అనేక ఆర్థిక ప్రయోజనాలు కోల్పోయారని, సకాలంలో వేతనాలు అందడం లేదని అన్నారు. లాభాల్లో ఉన్న కర్మాగారాన్ని బిజెపి పాలనలో నష్టాలకు నెట్టేయడం శోచనీయమన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు కె.రమణ, దిండు మోహన్, జివి.సుబ్బయ్య, కర్రి గోవిందరాజు, పెంట అప్పారావు, పులి చంద్రశేఖరరావు, డి.శ్రీనివాస్, నేలతేటి రాజు, ఎస్‌సి నాయుడు పాల్గొన్నారు.

1230వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చేపట్టిన రిలేదీక్షలు సోమవారం నాటికి 1230వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు గాజువాక జోన్ కార్యదర్శి ఎ.లోకేశ్వరరావు, డి.అప్పారావు, ఎం.ప్రసాద్, జి.అప్పారావు, ఎన్.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న సిఐటియు గాజువాక జోన్ నాయకులు

వైసిపికి ఓటమి తప్పదు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : గెలుపు పట్టాలపై కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తోందని, వైసిపికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ అన్నారు. సోమవారం దసపల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి తరుపున ఒకవేళ అభ్యర్థిని ప్రకటించని పక్షంలో తానే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానన్నారు. కూటమి మద్దతుతో బొత్స సత్యనారాయణపై గెలుపు బావుటా ఎగురవేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 887/2023 in O.S. No. 2/2021

Between:

1. సూరంపూడి కేశవరావు
2. సూరంపూడి దుర్గా భవాని

-పిటిషనర్స్/ వాద్లు

AND

1. మట్టపర్తి వెంకటరావు (died)

-ప్రతివాది

2. మట్టపర్తి తులసి
3. గుత్తుల అరుణ
4. మట్టపర్తి శ్రీదేవి

-రెస్పాండెంట్స్/ Proposed Party

To:

మట్టపర్తి శ్రీదేవి, D/o. late వెంకటరావు, 31 సం॥లు, ఉద్యోగం, డోర్ నెం. 42-15-3/11, క్వార్టర్ నెం. 556/12, రైల్వే క్వార్టర్స్, దొండపర్తి, విశాఖపట్నం, విశాఖపట్నం DMC.

-4వ రెస్పాండెంట్/ Proposed Party

పై నెంబరు పిటిషన్ దావా గ్రంధమునకు సంబంధించి 4వ రెస్పాండెంట్/ Proposed Party యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **ది.వి. 21-08-2024 వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 21-08-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్స్/ వాద్లు తరపు అడ్వకేట్
అనపర్తి, సెల్: 9849484239

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 886/2023 in O.S. No. 2/2021

Between:

1. సూరంపూడి కేశవరావు
2. సూరంపూడి దుర్గా భవాని

-పిటిషనర్స్/ వాద్లు

AND

1. మట్టపర్తి వెంకటరావు (died)

-ప్రతివాది

2. మట్టపర్తి తులసి
3. గుత్తుల అరుణ
4. మట్టపర్తి శ్రీదేవి

-రెస్పాండెంట్స్/ Proposed Party

To:

మట్టపర్తి శ్రీదేవి, D/o. late వెంకటరావు, 31 సం॥లు, ఉద్యోగం, డోర్ నెం. 42-15-3/11, క్వార్టర్ నెం. 556/12, రైల్వే క్వార్టర్స్, దొండపర్తి, విశాఖపట్నం, విశాఖపట్నం DMC.

-4వ రెస్పాండెంట్/ Proposed Party

పై నెంబరు పిటిషన్ దావా గ్రంధమునకు సంబంధించి 4వ రెస్పాండెంట్/ Proposed Party యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **ది.వి. 21-08-2024 వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 21-08-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్స్/ వాద్లు తరపు అడ్వకేట్
అనపర్తి, సెల్: 9849484239

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 885/2023 in O.S. No. 2/2021

Between:

1. సూరంపూడి కేశవరావు
2. సూరంపూడి దుర్గా భవాని

-పిటిషనర్స్/ వాద్లు

AND

1. మట్టపర్తి వెంకటరావు (died)

-ప్రతివాది

2. మట్టపర్తి తులసి
3. గుత్తుల అరుణ
4. మట్టపర్తి శ్రీదేవి

-రెస్పాండెంట్స్/ Proposed Party

To:

మట్టపర్తి శ్రీదేవి, D/o. late వెంకటరావు, 31 సం॥లు, ఉద్యోగం, డోర్ నెం. 42-15-3/11, క్వార్టర్ నెం. 556/12, రైల్వే క్వార్టర్స్, దొండపర్తి, విశాఖపట్నం, విశాఖపట్నం DMC.

-4వ రెస్పాండెంట్/ Proposed Party

పై నెంబరు పిటిషన్ దావా గ్రంధమునకు సంబంధించి 4వ రెస్పాండెంట్/ Proposed Party యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **ది.వి. 21-08-2024 వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 21-08-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్స్/ వాద్లు తరపు అడ్వకేట్
అనపర్తి, సెల్: 9849484239

గ్రామ పంచాయతీ కార్యాలయం - చిప్పాడ

రేఖా నెం. 24/2024 **టెండరు ప్రకటన** **తేదీ.12-08-2024**

విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామపంచాయతీ ఏరియాలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ వివరించిన పనుల కొరకు, సీల్డు టెండరు ఆహ్వానించడమైనది. టెండరు తేది: 20-08-2024 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు అప్పటికి హాజరగు టెండరుదారులు లేక వారి ఏజెంట్ల సమక్షంలో తెరువబడును. టెండరుదాఖలు చేయువారు విధిగా ధరావత్తు సొమ్ము చెల్లించి ఉండవలెను. ఖరారు కాబడిన టెండరుదారులు పంచాయతీ నిబంధనలు అనుసరించి 100/- రూపాయలు బాండు పేపరుపై అగ్రిమెంటు సమర్పించవలెను. టెండరు షరతులు మరియు టెండరు చేయు పనుల గూర్చి వివరములు ముందుగా ఈ కార్యాలయం పని వేళలయందు వచ్చి తెలుసుకొనలెను.

వ.నెం.	పని వివరములు	చెల్లించవలసిన ధరావత్తు మొత్తం
1.	గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ఆరుగురు, వాటర్ సప్లై పనుల నిర్వహణకు 3 (ముగ్గురు), వీధి దీపముల నిర్వహణకు ఇద్దరు, ఇతర పనులు నిమిత్తం-3 సిబ్బందితో నిర్వహించుటకు రేటు (పారిశుధ్య కార్మికులు మరియు పరివేకులు)	రూ 2000/-

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా పంచాయతీ అధికారి, విశాఖపట్నం వారి అనుమతి ఉత్తర్వులకు లోబడి ఖరారు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఏ కారణం చేతనైననూ రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు లేక మరలా నిర్వహించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- **నూర్జహాన్,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చిప్పాడ
భీమునిపట్నం మండలం

సం/- **వెంపాడ రమావతి** సర్పంచ్,
గ్రామపంచాయతీ, చిప్పాడ
భీమునిపట్నం మండలం.

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE CUM FAMILY JUDGE AT VISAKHAPATNAM
F.C.O.P. No.1842/2023

Between:
Sri. Bora Kanaka Reddy ...Petitioner

And:
Bora (Puthi) Laxmi @ Chinni and another ...Respondents

Notice to 1st Respondent:
Smt. Bora (Puthi) Laxmi @ Chinni W/o. Bora Kanaka Reddy, Hindu, aged 24 years, residing at D.No.1-49, Nidigattu Village and Gram Panchayat, Bheemunipatnam Mandal, Visakhapatnam-531163.

It is to inform you that the petitioner filed an application seeking for Divorce vide F.C.O.P. No.1842/2023 against you in the Honourable Court of the V Additional District Judge cum Family Judge at Visakhapatnam and the Honourable court directed you to attend before this Honourable court on **27-08-2024 at about 10:30 am** in the morning either in person or through an Advocate without fail. In case, if you fail to attend before this Hon'ble court, the matter will be decided by the Hon'ble court.

B. THATHARAO
ADVOCATE
SAGAR NAGAR,
VISAKHAPATNAM
Cell No.6303406325
6281714568.

Visakhapatnam,
Dt: 12-08-2024

మహారాజశ్రీ చోడవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No. 9 / 2022 O.S.No. 147 / 2021

బత్తి నాగేశ్వరరావు . . . డి.హెచ్.ఆర్.
మరియు:
యలమంచిలి శ్రీనివాసరావు . . . జె.డి.ఆర్.

వేలం ప్రకటన.

యిందుమూలంగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలులో వివరించిన జె.డి.ఆర్.కు పూర్తి హాక్కు అనుభవములు గల షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అమలు బాకీ రాబట్టే నిమిత్తం పైకోర్టులో **తే: 17-09-2024 దీని పగలు గం. 10.30ల నుండి సాయంత్రం గం.5.00లు** మధ్య బహిరంగంగా వేలం వేయుదురు. కావున వలయు వారు పై వేలములో పాల్గొని పాడుకోవలసినదిగా యిందుమూలంగా తెలియజేయడమైనది. మరిన్ని వివరములకు డి.హెచ్.ఆర్.తరపు వకీలుగారిని సంప్రదించవచ్చు.

SCHEDULE

District : Visakhapatnam Now Anakapalli
Mandal : Chodavaram
Village : Adduru
Item No.1 : Dry land in an extend of Ac. 0.12 cents comprised in S.No.37-22B and is bounded by
East : Property of Yelamanchili Peda Pydithalli
South : Property of Nagireddi Koti
West : Property of Yelamanchili Chinna Pydithalli
North : Property of Yelamanchili Chinna Pydithalli

డి.హెచ్.ఆర్. విలువ : రూ. 70,000/-
అమీను విలువ రూ. 5,00,000/-

కె.భాస్కరదాస్
తే:12-8-24 డి.హెచ్.ఆర్. తరపు వకీలు,
చోడవరం. సెల్: 9440042677

పెట్రోల్ బంకుల్లో కానరాని సేవలు

తాగునీటి కల్పనలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-ఆనందపురం : పెట్రోల్ బంకుల్లో వాహనదారులకు మెరుగైన సేవలందించాల్సిన యాజమాన్యాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి సౌకర్యాలకు సంబంధించి నామమాత్రంగా బోర్డులు ఉంటున్నాయి తప్ప వాటిని కల్పించడంలేదు. ప్రతి బంకులోనూ వాహనాలకు గాలి, వాహనదారులు తాగునీరు, మరుగుదొడ్లు కల్పించాల్సిన యాజమాన్యాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు వాహనదారులకు బంకు యాజమాన్యనకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ వాహనదారులపై యాజమాన్యాలు దురుసుగా ప్రవర్తిస్తున్న సందర్భాలూ లేకపోలేదు.

పెద్దిపాలెం జెసి ఎంటర్ ప్రైజెస్ పెట్రోల్ బంకులో వాహనదారులు మంచినీరు తాగుదామని ట్యాంక్ వద్దకు వెళ్లారు. ఆ బంకులో చిన్న డ్రమ్ములో తాగు నీరు పెట్టారు. గ్లాసుతో నీరు పట్టుకోవడానికి ప్రయత్నించగా చీమలు వచ్చాయి. దీంతో డ్రమ్ము పైకప్పు తీసి చూడగా నీటిలో చీమలు, పురుగులు దర్శనమిచ్చాయి. ఈ నీటిని తాగాలా అంటూ సిబ్బందిని వాహనదారులు ప్రశ్నించారు. బంకులు వద్ద గాలి పంపు బోర్డు మాత్రమే ఉందని, సిబ్బంది గాలి పెట్టడం లేదని వాహనదారులు చెబుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు, ముఖ్యంగా మహిళలకు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ వేయించుకున్నాక వాష్‌రూమ్‌కు వెళ్లామంటే మరుగుదొడ్లు లేక పలు ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్ బంకులలో మౌలిక వసతులను అధికారులు పరిశీలించాలని, సౌకర్యాలు కల్పించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

తాగునీటిని అందిస్తున్న డ్రమ్ములో ఉన్న చీమలు

నేరాలు ఘోరాలు

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలంలో టి. అర్జాపురం గ్రామానికి చెందిన కోరుబల్లి కృష్ణ (26)అనే యువకుడు జీడిచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘటనపై కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసారు. ఎస్ఐ తెలిపిన వివరాలివి. టి. అర్జాపురం ఎస్‌సి కాలనీకి చెందిన కృష్ణకు కాకినాడ జిల్లా సత్యవరానికి చెందిన మహాంకాళితో నాలుగేళ్ళ క్రితం వివాహమైంది. మృతుడు కృష్ణ 10 రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లి పోయాడు. అతడి ఆచూకీ కోసం భార్య, తల్లిదండ్రులు గాలించారు. ఆచూకీ తెలియకపోగా సోమవారం జీ. చీడిపల్లి గ్రామ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని శవంగా కనిపించాడు. మృతుడు పెదనాన్న కోరుబల్లి అప్పారావు జీడితోట వైపు వెళ్లగా దుర్వాసన రావడంతో వెళ్ళి చూడగా మృతదేహం కనిపించింది. భార్య, కుటుంబ సభ్యులు ఘటన స్థలంలో వున్న చెప్పులు ఆధారంగా మృతదేహం కృష్ణదేనని గుర్తించారు .ఈ అందిన సమాచారం మేరకు కొత్తకోట పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని, మృతదేహానికి పంచనామా నిర్వహించారు, పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య మహంకాళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

మందు బాబులకు జరిమానా

ప్రజాశక్తి- ఆనందపురం: మద్యం మత్తులో వాహనాలునడుపుతూ పట్టుబడిన 10 మందికి జరిమానా విధిస్తూ భీమిలి మెట్రోపాలిటన్ జడ్జి తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. ఇటీవల ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి పట్టుబడిన 10 మందిపై కేసు నమోదు చేసి భీమిలి కోర్టుకు తరలించగా, భీమిలి అదనపు మెజిస్ట్రేట్ డి.సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవనిఎస్ఐ పాపారావు హెచ్చరించారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం నీలకుండీలు జంక్షన్ వద్ద గల శ్రీ సాయి స్వామి వివేకానంద పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు అధ్యక్షతన సోమవారం డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా తాము కూడా డ్రగ్స్ రహితంగా ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లెంక సురేష్ మాట్లాడుతూ, నాసా 5వ వార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు వికలాంగులకు ఆహ్వానం

ప్రజాశక్తి -మధురవాడ: ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ, శిక్షణ, ఉత్పత్తి కేంద్రం (బక్కన్నపాలెం)లోని ఐటిఐలో వికలాంగ యువకులక మిగులు సీట్లు ప్రవేశాల కోసం మూడోదశ కౌన్సెలింగ్‌కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి జె.మాధవి, ప్రిన్సిపల్ సిహెచ్.భాస్కరరావు తెలిపారు. ఏడాది శిక్షణా కాలానికి సంబంధించి కార్పెంటర్ 18, షీట్మెటల్ 5, పెయింటర్ 15 సీట్లు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 31న కౌన్సెలింగ్ ఉంటుందని వివరించారు. ఉచిత ఫీజు, భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, వసతి సదు పాయం తదితరాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు iti.ap.govi.in వెబ్‌సైట్‌లో విద్యార్హత, నివాస, కుల, ఆదాయ, ఆరోగ్య ధ్రువపత్రం (సదరం), ఆధార్, రేషన్, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఫోన్ నెంబరు, ఈ-మెయిల్ తదితర వివరాలు పొందుపర్చాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7396424319 నెంబరును సంప్రదించాలని సూచించారు.

ఉత్సాహంగా డివైఎఫ్ఐ ఫ్రీడమ్ ఫైటర్స్ టోర్నీ

ప్రజాశక్తి - అరిలోవ : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డివైఎఫ్ఐ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన సోమవారం అరిలోవ హెల్త్ సిటీ క్రీడ మైదానంలో ఫ్రీడమ్ ఫైటర్స్ కప్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆరిలోవ సీఐ గోవిందరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, తాగి గొడవలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు మాట్లాడుతూ, యువత క్రీడల్లో ముందుండాలని అన్నారు. భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు లాంటి నాయకులు యువకులుగా ఉన్నప్పుడే దేశం కోసం ప్రాణాలు అర్పించారని, వారి ఆశయ సాధనకు డివైఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. టోర్నమెంట్‌లో మొదటి బహుమతిని ముత్యమాంబ యూత్, రెండో బహుమతిని వైజాగ్ శ్రీను జట్టు, మూడో బహుమతిని ముత్యమాంబ జూనియర్ జట్టు గెలుపొందాయని వివరించారు. అనంతరం డివైఎఫ్ఐ మాజీ నాయకులు శంకరరావు విజేతలకు ట్రోఫీ, ప్రైజ్ మనీ అందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రావణ్, జిల్లా నాయకులు ముఖేష్ రాజా, పవన్, రాజు, ఆరిలోవ యువత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆదిలక్ష్మిని అభినందిస్తున్న హెచ్ఎం రత్నం, ఉపాధ్యాయులు

బాక్సింగ్ పోటీల్లో ఆదిలక్ష్మికి రజతం

ప్రజాశక్తి -భీమునిపట్నం : భారత్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యాన హర్యానాలోని రొహతక్‌లో ఇటీవల జరిగిన జాతీయ బాక్సింగ్ పోటీల జూనియర్ విభాగంలో (42 కిలోలు) మండలంలోని చిప్పాడ జెడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని కొసన ఆదిలక్ష్మి బ్రాంజ్ మెడల్ (రజతం) సాధించిన ట్లు హైస్కూల్ హెచ్ఎం రత్నం సోమవారం తెలిపారు. కోచ్ వాసుపల్లి ఆదినారాయణ వద్ద ఈమె రెండేళ్లగా శిక్షణ పొందినట్లు తెలిపారు. రజత పతకం సాధించిన ఈమె సెప్టెంబర్‌లో నేపాల్ లో జరుగనున్న అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈమెది పేద కుటుంబం కావడంతో నేపాల్ లో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు రూ.25 వేలు ప్రవేశ రుసుం అవసరమని, దాతలు ముందుకొచ్చి ప్రోత్సహించాలని కోరారు. రజతం సాధించిన విద్యార్థిని ఆది లక్ష్మిని, కోచ్ ఆదినారాయణను పాఠశాలలో హెచ్ఎం రత్నం, ఉపాధ్యాయులు రేఖ అప్పారావు, ఎస్.విజయ్‌కుమార్, రాజేశ్వరి, సత్యవతి, అనురాధ తదితరులు అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

రైల్వేజోన్ స్థలానికి రహదారి సన్నాహాలు

అడ్డుకున్న గిరిజనులు

రోడ్డు పనులను అడ్డుకుంటున్న స్థానిక గిరిజన మహిళలు

ప్రజాశక్తి - ఆరిలోవ : ముడసర్లోవ వెనుక భాగంలో రైల్వే జోన్‌కు కేటాయించిన స్థలానికి వెళ్లేందుకు రహదారి ఏర్పాటుకు సోమవారం జివిఎంసి అధికారులు సన్నాహాలు చేపట్టారు. దీనిలో భాగంగా శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల ఎదురుగా గల బిఆర్‌టిఎస్ రహదారి నుంచి రైల్వేజోన్‌కు కేటాయించిన స్థలానికి రోడ్డు ఏర్పాటుకు సోమవారం జివిఎంసి కమిషనర్, కలెక్టర్ ఆదేశాల మేరకు టిపిఒ వరప్రసాద్, జివిఎంసి సిబ్బంది జెసిబితో వెళ్లి పనులు ప్రారంభించారు. ఈ పనులను స్థానిక శ్రీకృష్ణాపురం గిరిజనులు అడ్డగించారు. గతంలో ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయించిన స్థలం అని, ఇక్కడ ఎలా పనులు చేస్తారని ప్రశ్నించారు. దీనికి సంబంధించిన పత్రాలు ఏమైనా ఉంటే పైఅధికారులకు ఫిర్యాదు చేయాలని జివిఎంసి అధికారులు సూచించారు.

ర్యాగింగ్ రహితంగా ఎయును నిలపాలి

ప్రజాశక్తి-విశాఖపట్నం : ర్యాగింగ్ రహితంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నిలపాలని ఎయు విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్.విజయమోహన్ అన్నారు. ఎయు ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ రహిత క్యాంపస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ, ర్యాగింగ్ వల్ల యువత జీవితం నాశనం అవుతుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడటం, ర్యాగింగ్‌ను ప్రోత్సహించడం సరికాదన్నారు. విద్యార్థుల మధ్య స్నేహభావం, సత్సంబంధాలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే విద్యార్థి వ్యవహారాల కార్యాలయానికి తెలియజేయాలన్నారు. నిరంతరం విద్యార్థులకు ఆచార్యులు, సిబ్బంది అవసరమైన సహకారాన్ని అందిస్తారని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు బానిస కారాదని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని కలిగి ఉండాలని ఆచార్య విజయ్ మోహన్ సూచించారు. యువతరం విలువైన మానవ వనరులుగా, మేథో వనరులుగా నిలవాలన్నారు. ర్యాగింగ్‌కు, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆచార్య పాల్ డగ్లస్, ఆచార్య ఎస్ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ దివీస్‌లో భద్రతా వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులు, కార్మికులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు అందజేశారు. జాతీయ భద్రతా దినోత్సవం, అగ్నిమాపక, ప్రపంచ భద్రతా దినోత్సవం, పర్యావరణ, జాతీయ విద్యుత్ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. సంస్థలో జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి కర్మాగారాల శాఖ డైరెక్టర్ జె.చంద్రశేఖర్‌వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దివీస్‌లో విపత్తుల పట్ల యాజమాన్యం నిత్యం అప్రమత్తంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ సందర్భంగా భద్రతపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎల్‌వి.రమణ మాట్లాడుతూ, భద్రతా ప్రమాణాలు నెలకొల్పేందుకు ప్రతి ఏటా యాజమాన్యం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు. భద్రతా విభాగం అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ, భద్రతపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.సురేష్, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ కె.సుధాకర్, సంస్థ జనరల్ మేనేజర్లు కె.సుబ్బారావు, వైఎస్.కోటేశ్వరరావు, భద్రతా విభాగం అధికారి ప్రసాద్, ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న ఉద్యోగులు, కార్మికులు

వరినాట్లుపై విద్యార్థులకు వివరిస్తున్న వెంకటరత్నం

మనిషి జీవనాధారం వ్యవసాయం

గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి వెంకటరత్నం

ప్రజాశక్తి -ఆనందపురం : మనిషి జీవనాధారం వ్యవసాయమని, భూమి మీద ప్రప్రథమంగా మొదలైన వృత్తి వ్యవసాయం అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె.వెంకటరత్నం అన్నారు. ఇంటెల్లి విద్యార్థులతో కలిసి ఆనందపురం మండలం చందక గ్రామంలో శంకర్, మోహన్ రైతులకు చెందిన పొలాల్లో వరి నాట్లును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జె.వెంకటరత్నం మాట్లాడుతూ, ఇంటెల్లి విద్యా సంస్థ చాలా కాలంగా విద్యార్థులకు ప్రకృతి ఆధారిత వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కల్పించేందుకు కృషి చెయ్యడం అభినందనీయమన్నారు. రైతులు వ్యవసాయం చేస్తున్నారు కాబట్టే మనం మూడు పూటలా భోజనం చేయగలుగుతున్నామన్నారు. మనకు ఆహారాన్ని అందించే రైతును గౌరవించడం మన కర్తవ్యం అన్నారు. విద్యార్థులంతా వ్యవసాయం చేయడం కూడా నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ ఫ్యాకల్టీ జయశ్రీ, శ్రీలత, మాధురి, సత్యవతి, కృష్ణ, గ్రీన్ క్లైమేట్ టీం వాలంటీర్లు జెనపరెడ్డి రవితేజ, ఇళ్ల కృష్ణకుమారి, చిత్రకారుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్లు

గాజువాకలో సెలెస్ట్ మాల్ ప్రారంభం

ప్రజాశక్తి -గాజువాక : పాత గాజువాక లంకా మైదానం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలెస్ట్ మాల్‌ను సంస్థ డైరెక్టర్లు మోనిష్ రావ్, మనీష్ కర్నీజలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశాఖ నగరంతో పోటీ పడుతూ గాజువాక పట్టణం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ఇక్కడ ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని, ఈ క్రమంలో సెలెస్ట్ మాల్‌ను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. బ్రాండెడ్ వస్తువులు, దుస్తులు, చిన్నారులు, మహిళలు, యువతకు కావాల్సిన అన్ని రకాల వస్త్రాలు ఒకే చోట లభిస్తాయని తెలిపారు. ఖరీదైన వస్త్రాలను ఇక్కడ ప్రజలకు అనువుగా ఉండేలా ధరలు నిర్ణయించి అమ్మకాలు జరుపుతున్నామని చెప్పారు. త్వరలోనే మిగతా షాపింగ్ ప్రపంచమంతా అందుబాటులోకి వస్తుందన్నారు. ఒకే చోట అన్ని వస్తువులు దొరికేలా మాల్ రూపుదిద్దుకుంటుందని చెప్పారు. కొనుగోలుదారుల వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు సెల్లార్‌లో సదుపాయం కల్పించామని తెలిపారు. వి2 మాల్‌లో నాణ్యమైన వస్త్రాలు తక్కువ ధరకే లభిస్తాయని, ఈ అవకాశాన్ని గాజువాక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీసీని అభినందించిన అడిషనల్ ఎస్‌పి

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణరావును స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్‌పి డి.గంగాధరరావు మర్యాదపూర్వకంగా కలిసారు. వీసీ ఆచార్య శశిభూషణ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎయు విసి శశిభూషణరావును అభినందిస్తున్న అడిషనల్ ఎస్‌పి గంగాధరరావు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి -ములగాడ : యువత భవిష్యత్తును, కుటుంబ జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మల్కాపురం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.విద్యాసాగర్ కోరారు. జివిఎంసి 63వ వార్డు పరిధి క్రాంతినగర్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యాన 'గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు వద్దు –ఆరోగ్యం, జీవితం ముద్దు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎస్ విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ, గంజాయి, డగ్స్ వినియోగం పెరగడం, విద్యార్థులు, యువత వాటి బారిన పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, కదలికలపై జాగురూకతతో వ్యవహరించాలని, పెడమార్గాల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగానూ, మానసికంగానూ తీవ్రంగా బలహీన పడిపోతారని, భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసినా, అమ్మినా, సేవించినా చట్టపరమైన శిక్షలకు గురవుతారని తెలిపారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మరడాన జగ్గునాయుడు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మద్యం, మత్తు పదార్థాలు వల్ల యువతతో పాటు అనేక సామాన్య కుటుంబాలు చిధ్రమవుతున్నాయని, వీటి నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ వ్యాపారం, వాడకం నేడు పెద్ద ఎత్తున పెరిగిందని, అక్రమార్కుల చేతుల్లో రూ.కోట్ల సంపద పోగు పడుతోందని, వీరు

సదస్సులో మాట్లాడుతున్న సిఐ విద్యాసాగర్, వేదికపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జగ్గునాయుడు తదితరులు

చట్టం నుంచి తప్పించుకుంటూ అమాయకులైన గిరిజన రైతులు, యువత బలైపోతున్నారని తెలిపారు. గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు సబ్సిడీ, రుణాలు, ఆర్థిక సహాయం చేయడం ద్వారా గంజాయి పంటసాగును అరికట్టాలని, గిరిజన యువతకు సరైన ఉపాధి కల్పించడం ద్వారా గంజాయి సరఫరాను అరికట్టాలని కోరారు. గంజాయి వ్యాపారంలో రాజకీయ నాయకుల జోక్యాన్ని పూర్తిగా నివారించాలని, అక్రమార్కులు ఏ స్థాయిలో ఉన్నా కఠినంగా శిక్షించడం ద్వారా గంజాయి వ్యాపారాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వాలు పరిగణించడం విడనాడాలని కోరారు. డివైఎఫ్ఐ జోన్ అధ్యక్షులు ఎస్.వాసు అధ్యక్షతన జరిగిన సదస్సులో సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు, క్రాంతినగర్ బాపూజీ గ్రామాభ్యుదయ సంఘం అధ్యక్షులు కె.పరదేశినాయుడు, ప్రధాన కార్యదర్శి జి.రమణమూర్తి, సీనియర్ సలహాదారు తోటరత్నం, గ్రామ సంఘం నాయకులు పి.వి.భాస్కరరావు, ఎన్.శ్రీనివాసరావు, పి.సురేష్, జి.దుర్గాప్రసాద్, వి.సత్తిరాజు, జి.సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.గోపాలకృష్ణ, ఎం.ఆదినారాయణ, కూన రమేష్, డివైఎఫ్ఐ క్రాంతినగర్ అధ్యక్ష కార్యదర్శులు జి.రామకృష్ణ, కె.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు జి.నరేష్, జి.దాసు, బి.ప్రేమ్‌కుమార్, కోటేశ్వరరావు, సురేష్, ఎం.కిరణ్, ఎన్.లోకేశ్వరరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ప్రభుత్వాలే దేశానికి ఆదర్శం

సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పద్మ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వామపక్ష ప్రభుత్వాలే దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని నిరూపించిన గొప్ప దార్శినికుడు బుద్ధదేవ్ భట్టాచార్య అని సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు బి.పద్మ అన్నారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య సంతాప సభ సిపిఎం కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం కంచరపాలెంలో నిర్వహించారు. బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు తెలుగు రమణ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బి.పద్మ మాట్లాడుతూ, భట్టాచార్య విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లోను, సాహిత్య రంగాల్లోనూ గణనీయమైన పాత్ర పోషించారన్నారు. 5 దశాబ్దాల కాలం పాటు రాజకీయ రంగంలో, సిపిఎం సిద్ధాంతాన్ని, పార్టీ నిర్మాణాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో ఆచరణలో పెట్టి చూపించారని తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా అనేక సంవత్సరాలు పనిచేశారన్నారు. తరువాత పార్టీ బాధ్యతలు చేపట్టి కేంద్ర కమిటీ సభ్యులుగా, పొలిట్‌బ్యూరో సభ్యులుగా పనిచేశారని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధి ఎమ్మెల్యేగా, హోమ్ మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేశారని తెలిపారు. వామపక్ష ప్రభుత్వాలు ఈ దేశానికి ఏ రకంగా మార్గదర్శకంగా ఉంటాయో చేసి చూపించారన్నారు. రాజకీయ విలువలు కోల్పోతున్న నేటి తరుణంలో రాజకీయ విలువలు కలిగిన నాయకులను కోల్పోవడం నేటి తరానికి చాలా నష్టదాయకం అన్నారు. బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాలను, దోపిడీ లేని వ్యవస్థను సమసమాజం పార్టీ లక్ష్యాన్ని నెరవేర్చాలని పిలుపునిచ్చారు. బివిఎన్ఆర్ ఫౌండేషన్ నాయకులు ఎన్.అప్పలరాజు, జోన్ పార్టీ నాయకులు ఒ.అప్పారావు, ఆర్ఎస్ఎన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్.భాగ్యలక్ష్మి, సాయికుమారి, సోమేశ్వరరావు, ఎం.ఈశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, బి.సింహాచలం, కె.అనురాధ, పి.రామారావు పాల్గొన్నారు.

20ఎ బస్సును పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : హెచ్‌బి.కాలనీ నుంచి పాత పోస్టాఫీస్ వరకు ఉండే 20 ఎ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ విశాఖ ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజుకు వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు సీతమ్మధారలోని కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 1983 నుంచి హెచ్‌బి కాలనీ నుంచి పాత పోస్టాఫీసుకు 28 బస్సు ఉండేదని తెలిపారు. కొన్ని కారణాల వల్ల నిలిపివేశారని వివరించారు. దీనిపై అధికారులతో మాట్లాడి నడిచే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు హామీ ఇచ్చినట్లు ప్రకాశరావు తెలిపారు.

అత్తింటి సభ్యులతో ప్రాణహాని ఉందని ఆందోళన

ప్రజాశక్తి-సీతమ్మధార : అత్తింటి సభ్యులతో తనకు ప్రాణహాని ఉందని దొండపర్తికి చెందిన వెన్నెల కృష్ణవేణి నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన భర్త చనిపోయి ఎనిమిదేళ్లు అయిందని, ఆడపడుచులు, కుటుంబ సభ్యులు తనను కొడుతూ హింసిస్తున్నారని తెలిపారు. బీహార్ గ్యాంగ్‌తో తనను చంపేస్తామని బెదిరిస్తున్నారని వాట్సాప్ ద్వారా నగర పోలీస్ కమిషనర్‌కు, నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు కల్పించుకొని తనను కాపాడాలని కోరారు.

ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేస్తే చర్యలు

ట్రాఫిక్ సిఐ కాంతారావు

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం కూడలిలో ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ కాంతారావు హెచ్చరించారు. ఆనందపురం కూడలిని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫుట్ పాత్‌పై పూల వ్యాపారం చేస్తున్న వారి వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. పాదచారులకు కూడా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. విశాఖ నగరం నుంచి వస్తున్న వాహనాలు బ్రిడ్జి కింద నుంచి రావడంతో ఫుట్ పాత్‌పై వెళ్లాల్సిన పాదచారులు రోడ్డుపై వెళ్లడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. నిబంధనల అతిక్రమించి

ఫుట్‌పాత్ ఆక్రమణదారులను హెచ్చరిస్తున్న సిఐ కాంతారావు తదితరులు

ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ పాపారావుకు, సిబ్బందికి తగిన సలహాలు సూచనలిచ్చారు.

దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యుడు మృతికి నివాళి

ప్రజాశక్తి -మధురవాడ : చంద్రంపాలెం దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస వెంకటరమణ మృతి తీరని లోటు అని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పేర్కొన్నారు. సోమవారం దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు మృతుని ఇంటికి వెళ్లి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మోసపూరిత బడ్జెట్

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మధ్యతరగతి సామాన్య ప్రజలను మోసగించేదిగా ఉందని, ఇది మోసపూరిత దగా బడ్జెట్ అని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజయ్ శర్మ తెలిపారు. ద్రవ్యోల్బణం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 2024 అంశంపై స్థానిక ఎల్ఐసి క్లబ్ సమావేశ మందిరంలో సోమవారం జెఎన్ శాస్త్రి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఏ అజయ్ శర్మ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు పెద్దపేట వేసిందన్నారు. రైతులకి ఈ బడ్జెట్లో 2.5శాతం తగ్గించారని అదేవిధంగా మద్దతు ధర ఇతర అంశాలపై స్పష్టత లేదని పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ పై 18 శాతం జీఎస్టీ వేయడం, మధ్యతరగతి, సామాన్య ప్రజల్లో ఇన్సూరెన్స్‌కి దూరం చేయడమన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ పై కూడా జిఎస్టి విధించడం దుర్మార్గమన్నారు. లగ్జరీ వస్తువులపై జీఎస్టీ తగ్గించారని, ధరలు పెరుగుదల, నిరుద్యోగం సమస్యలపై ఈ బడ్జెట్లో సరైన కేటాయింపులు లేవని కోరారు. ఆంధ్ర రాష్ట్రానికి కూడా ఈ బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. రాజధాని నిర్మాణానికి వివిధ సంస్థల నుంచి అప్పులు ఇప్పిస్తామన్నారు గాని, ప్రభుత్వం తన వాటాగా ఒక పైసా కూడా విదల్చకపోవడం శోచనీయమన్నారు. పోలవరం ప్రోజెక్ట్, వెనుకబడ్డ జిల్లాలకు, రైల్వే జోను వంటి వాటిపై ఎటువంటి కేటాయింపులు లేవన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి కూడా స్పష్టత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి కార్యదర్శి ఆదారి శ్రీనివాసరావు, ఎన్కె శాస్త్రి, బి. ఉమామహేశ్వరరావు, గంటా శ్రీరామ్, ఆర్, శంకరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజశర్మ

పల్లా శ్రీనివాసరావు సమక్షంలో టిడిపిలో చేరిన ఎంపిపి

టిడిపిలో చేరిన ఎంపిపి నాగేశ్వరదేవి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

ఎమ్మెల్సీ ఎన్నికల వేళ బుచ్చయ్యపేట మండలంలో వైసీపీకి షాక్ తగిలింది. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి, పోలేపల్లి ఎంపీటీసీ సీతా సన్యాసినాయుడు, వడ్డాది-1 ఎంపీటీసీ ఇంటి అప్పారావు వైసీపీ నుండి అధికార టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ,వడ్డాది టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్ పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యే బండారుకు వినతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని పలు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి జనసేన మండల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బండారును తన స్వగ్రామం వెన్నెలపాలెంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బండారు సానుకూలంగా స్పందించారని రామ్మూర్తి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హేమంత్, సంయుక్త కార్యదర్శి నానాజీ, వాకపల్లి గ్రామ అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి కాశి, సుందరరావు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని పెద్దమదిన గ్రామంలో సోమవారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యఅధికారి బెహరా ప్రసాదరావు మాట్లాడుతూ పశువుల్లో ఆడ దూడల ఉత్పత్తికి నిర్ధారిత వీర్యం జిల్లాల్లో అన్ని పశు వైద్యకేంద్రాల్లో సిద్ధంగా ఉందని తెలిపారు. ఆవులు, గేదెల్లో ఆడ సంతానాన్ని ఉత్పత్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో లింగ నిర్ధారిత వీర్యాన్ని రైతులకు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్క యూనిట్ ధర రూ.1350 కాగా కేంద్ర ప్రభుత్వం రూ.850 భరిస్తుందని, రైతులు రూ.500 చెల్లించాలన్నారు. ఈ శిబిరంలో 59 పశువులకు గర్భ కోశ పరీక్షలను, పేడ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు భాను బాబు, రాము, సౌజన్య, శివకుమార్, ఉమామహేశ్వరి, వెటర్నరీ అసిస్టెంట్ పి నాగేశ్వరరావు, గొంపా మణికంఠ, జి సత్యనారాయణ, సీతారాం, భాగ్యమాత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

600 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

ప్రజాశక్తి -కశింకోట

కశింకోట మండలం బయ్యవరం గ్రామం నుండి తేగాడ గ్రామంలో గల మోడల్ స్కూల్ వరకూ సుమారు 5 కిలోమీటర్ల దూరం ఉమా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సోమవారం 600 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. దీనిని కశింకోట సిఐ వినోద్ బాబు ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు ద్వారపురెడ్డి పరమేష్, కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, ఎస్కే. బాబర్, చెట్టుబిల్లి అప్పలనాయుడు, కర్రి సత్యనారాయణ, గూడెపు చలపతి, కాంగ్రెస్ నాయకులు సనేడ గజ్జాలు, ఉమాశంకర్, భరత్, గ్రామ సచివాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ జెండాతో ప్రదర్శన చేస్తున్న దృశ్యం

ఆటలు ఆడిస్తున్న ఐద్వా నాయకులు ఆర్.లక్ష్మి

ఐద్వా ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

76వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సందర్భంగా సోమవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మోసయ్యపేట గ్రామంలో విద్యార్థులకు ఆటల పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లెమన్ స్పూన్ మ్యూజికల్ చైర్ ఇన్ అవుట్ వంటి ఆటల పోటీలు ఆడించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ లక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తితో బాలల్లో దేశభక్తి భావం పెంపొందించేందుకు ఇటువంటి క్రీడలో చాలా అవసరమన్నారు. బాలలందరూ నడుం బిగించాలని నవ సమాజానికి అంకితభావంతో స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ధూళి సిరి ధూళి పావని విఘ్నేశ్వరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రాంకీ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పరవాడ : రాంకీ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా రాంకీ పరిపాలన కార్యాలయ ఆవరణలో విశాఖ ఫార్మాసిటీ సహకారంతో రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా పిపిలాల్ కష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాల్ కృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో అవసరమైన మేరకు రక్త నిది కేంద్రం నందు రక్తం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుక బడిన జిల్లాలు ఉమ్మడి విశాఖ , విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో గర్భిణీల ప్రసవ సమయంలో రక్తం అందక చాలా మంది మహిళలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్క పౌరుడు సంవత్సరానికి కనీసం 3 సార్లు రక్త దానం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మెన్ కెశ్రీనివాస రావు, విశాఖ ఫార్మాసిటీ డీజీఎం. గిరిధర్ భక్షి , రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కె .శ్రీకాంత్ , విశాఖ ఫార్మాసిటీ , రాంకీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ ఉచిత రక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొని రక్తదానం చేశారు.

బిసి బాలికల హాస్టల్‌లో చకచకా పనులు

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం బీసీ బాలికల వసతి గృహంలో వసతులు లేని, సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఆదివారం హాస్టల్ విద్యార్థినులు చేపట్టిన ఆందోళనకు అధికార యంత్రాంగం స్పందించింది. హుటాహుటిన సోమవారం హాస్టల్లో వాటర్ ట్యాంకులు ఏర్పాటు, మరుగుదొడ్లకు డోర్స్, గదుల్లోనూ, హాస్టల్ పరిసర ప్రాంతంలోనూ ఎలక్ట్రీషన్ పనులు చకచకా జరుగుతున్నాయి. మంగళవారం రాష్ట్ర స్థాయి అధికారులు హాస్టల్ తనిఖీకి రానున్నట్లు తెలుస్తుంది. దీంతో జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు హాస్టల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు మోక్ష లభించింది.

మహిళలపై దాడులను అరికట్టాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి వరలక్ష్మి

ప్రజాశక్తి -అనకాపల్లి

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి. వరలక్ష్మి అన్నారు. అనకాపల్లి బీసీ హాస్టల్‌లో ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డిడి వరలక్ష్మి మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో మహిళలపై జరుగుతున్న దాడులను, మత్తు పానీయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పిల్లలు చదువుకున్న వయసులో గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత తప్పుడు మార్గం వైపు వెళ్లే విధంగా మహిళలపై చిన్నారులపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే రాష్ట్రంలో కొన్ని సంఘటనలు జరగడమే ఇందుకు ఉదాహరణ అన్నారు. పిల్లలు చదువుతోపాటు ఆటలు కూడా ఆడితే ఉల్లాసంగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం బీసీ హాస్టల్ లో విద్యార్థులతో గేమ్స్ కండక్ట్ చేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా నేత వరలక్ష్మి

డ్రగ్స్ వినియోగంతో యువత నిర్వీర్యం

మాట్లాడుతున్న చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు డేవిడ్

ప్రజాశక్తి -అనకాపల్లి

దేశంలో యువత డ్రగ్స్ వినియోగించడం వల్ల నిర్వీర్యం అవుతున్నారని ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయ బాబు అన్నారు. స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు సోమవారం "నాశ ముక్త్ భారత్ అభియాన్" పేరున విద్యార్థులందరినీ సమావేశపరచి వారి చేత డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. దేశంలో డ్రగ్స్ వినియోగం పెరిగి యువత నిర్వీర్యం అవుతున్న పరిస్థితులలో కళాశాల యువత రేపటి భావిభారత పౌరులే కాబట్టి వారందరి చేత ప్రతిజ్ఞ చేయించామన్నారు. దీనివలన మిగిలిన వారికి డ్రగ్ ఫ్రీ ఇండియా ముఖ్య ఉద్దేశ్యమును చేరవేయగలిగిన వారవుతారని ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చోడవరం : మధికద్రవ్యాల వినియోగిస్తే చట్టపరంగా నేరస్తులు అవ్వడమే కాకుండా తమ విలువైన జీవితాలను కోల్పోవటం జరుగుతుందని చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, లైన్స్ క్లబ్ చైర్పర్సన్ కె డేవిడ్ అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా, విద్యార్థి దశ నుంచే రేపటి తరం నవ యువతీ యువకుల జీవితాలకు మంచి మార్గాన్ని నిర్దేశించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీసెస్ చైర్ పర్సన్ శ్రీ ముక్కా రమేష్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమారాణి, ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మన్నేశ్వరి, చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వినయ్ కుమార్, ఆర్కు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డబ్బిరు సత్య ప్రసాద్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు పసుమర్తి సాంబశివరావు, ప్రెస్‌బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల పిడి గోతిరెడ్డి రాంబాబు, సోషల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి గౌరీష్ , సెక్షన్ ఆఫీసర్ రమణ, నరసయ్యపేట సర్పంచ్ నాగబాబు, గనిరెడ్డి పాల్గొన్నారు.

గ్రోయిన్ల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి ఎల్లయ్య కాలవ గ్రోయిన్, చెర్లోపల్లి గ్రోయన్, జీవీఎంసీ పరిధిలో గల డ్రైనేజీలు ఆక్రమణ దారులకు నిలయాలుగా మారాయని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు రుత్తల శంకరరావు, మండల కమిటీ సభ్యులు కాళ్ళ తెలయ్యబాబు, బోప్పే ఉమా మహేశ్వరరావు పి. చలపతిలు విమర్శించారు. సోమవారం సిపిఎం ప్రతినిధి బృందం గ్రోయిన్లను పరిశీలించడం జరిగింది. పరిశీలనలో నీటిపారుదల శాఖ, గ్రేటర్ విశాఖ పట్నం మున్సిపల్ కార్పొరేషన్, జివిఎంసి అనకాపల్లి జోనల్ అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపించిందన్నారు. ఆక్రమణలులకు గురవడంతో పాటు కాలువలన్నీ పూడుకుపోవడంతో సాగునీరు, పంట పొలాలకు అందటంలేదన్నారు. డ్రైనేజీ నీరు కూడా బయటకు పోకుండా ఎక్కడికి ఎక్కడ ఉండటంతో దోమలకు ఉత్పత్తి నిలయంగా మారిపోయాయన్నారు. అలాగే జీవీఎంసీ డ్రైనేజీ కాలువలో నీరును పంటకాలవలో కలిపేయడంతో ఈ కాలువలన్ని మురికి కాలువలుగా మారిపోవడం జరిగిందన్నారు. ఆ కాలువలను కూడా కొంతమంది ఆక్రమించుకోవడంతో నీరు బయటకు పోయే పరిస్థితి లేకుండా అధ్వానంగా తయారయ్యాయని వాపోయారు. జీవీఎంసీ నుంచి అనకాపల్లి పూడిమడక రోడ్లో అవుట్లెట్స్ లేకపోవడం వల్ల డ్రైనేజీ నీరు బయటకు వెళ్లడంలేదు. దీంతో అటు రైతులకు, ఇటు పట్నంలో నివాసం ఉండే ప్రజలకు కూడా తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. వీటిపై సిపిఎం పార్టీ గతంలో కూడా ఆందోళన చేసి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఈ సమస్య మరింత జటిలంగా ఉంటుందన్నారు. దోమల వలన పట్టణ ప్రజలు అంటు వ్యాధుల బారిన పడి వేలాది రూపాయలు హాస్పిటల్స్‌కి , దోమల చక్రాలకి ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులకు, ఇటు పట్టణ ప్రజలకు ఈ కాలువ సమస్యను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ కోరుతుందన్నారు. కాలువల్లో పూడికి తీయాలని అదేవిధంగా పట్టణ ప్రజలకు ఔట్లెట్స్ ఏర్పాటు బయటకు మురుగు నీరు పొయ్యే విధంగా చేయాలని, అదేవిధంగాపంట కాలువల్లో ఆక్రమణదారులను తొలగించి నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

గ్రోయిన్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

హాస్టల్‌లో వసతుల లేమిని సుమోటోగా స్వీకరిస్తున్నాం

ప్రజాశక్తి- అనకాపల్లి

చోడవరం పట్టణం అన్నవరం బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం శుచి,శుభ్రతలతో భోజనం పెట్టకపోవడం, మౌలిక సదుపాయాల లేమిపై సోమవారం వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన వార్తలకు సీరియస్‌గా తీసుకుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సుమోటోగా స్వీకరిస్తున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వ్యవహారంలో హాస్టల్ సిబ్బంది విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నారని, మరుగు దొడ్లు, ఇతర సదుపాయాలపైనా, బాలల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారా తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, జిల్లా ఉన్నతాధికారులు త్వరితగతిన తమకు నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. నివేదికలో పొందుపర్చిన అంశాల ఆధారంగా అధికారులు,సిబ్బందిపై చర్యలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

డైట్‌లో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు వర్క్‌షాప్

ప్రజాశక్తి -అనకాపల్లి

స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో గత పది రోజులుగా ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు వర్క్ షాపు నిర్వహిస్తున్నారు. ట్రైనర్ సి. హెచ్.సంతోష్ విద్యార్థులకు సర్క్యూట్ బోర్డు తయారి విధానాన్ని,దాని ఆవశ్యకతను వివరించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ కళాశాలలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, మెలుకువలు నేర్చుకుంటారని తెలిపారు. ఈ. సి. ఈ విభాగాధిపతి డాక్టర్ పి. పూర్ణ ప్రియ మాట్లాడుతూ విద్యార్థులకు సర్క్యూట్ బోర్డు తయారి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా శ్యామ్ ప్రసాద్, డిప్యూటీ యెచ్. ఒ. డి బి. టి అర్చన, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.సునీల్, పి.అమృత, డీన్ అకడమిక్ ఈశ్వరరావు, ప్రోజెక్ట్ ఇంజినీర్ బి.శేషగిరి రావు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్లకు విద్యుత్ పునరుద్ధరణ

ప్రజాశక్తి కథనానికి స్పందించిన అధికారులు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని దిబ్బిడిలో తెగిపోయిన విద్యుత్ వైర్లను పునరుద్ధరించి, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దిబ్బడిలోని వంక చెరువు కింద పొలాల్లో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా అయ్యే విద్యుత్ వైర్లు చెట్లు తొలగింపు సందర్భంగా తెగిపోవడంతో పది రోజులుగా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయం విధితమే. దీంతో వరి నాట్లకు అవకాశం లేకుండా, ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు తెలపడంతో ఆదివారం ప్రజాశక్తి దినపత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. దీనికి స్పందించిన అధికారులు ఆదేశాలతో సోమవారం విద్యుత్ శాఖ సిబ్బంది తెగిపోయిన విద్యుత్ వైర్లను సరి చేశారు. విరిగిన కేసరాలు తదితర పరికరాలను అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కావడంతో వ్యవసాయం మోటార్లకు విద్యుత్ సరఫరా అవుతుంది. వ్యవసాయ పనులకు అనువుగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ల్యాబ్ సౌకర్యాలు లేని ఐటిఐలో పరీక్షలు ఎలా నిర్వహిస్తారు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈనెల 12 నుంచి ఐటిఐ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో కనీస ల్యాబ్ సౌకర్యాలు లేని అనేక ప్రైవేటు కళాశాలలకు పరీక్షల అనుమతి ఎలా ఇస్తారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మామిడి రమణ ప్రశ్నించారు. స్థానిక దొడ్డి రాము నాయుడు కార్మిక కర్షక నిలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో కొన్ని ప్రైవేటు ఐటిఐ కళాశాలకు ప్రాక్టికల్ చేసేందుకు ల్యాబ్ సౌకర్యం లేనందున గతంలో అనకాపల్లి జిల్లా ఐటిఐ కన్వీనర్కి ప్రైవేటు కళాశాలలో ప్రాక్టికల్ ల్యాబ్ లేవని అక్కడ కనీసం మౌలిక వసతులు లేవని, విద్యార్థులకు సరైన విద్యా బోధన జరగట్లేదని ఐటిఐలకు సంబంధించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే సంబంధిత అధికారి పట్టించుకోకపోగా ల్యాబ్ సౌకర్యం లేని కళాశాలలకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడమే కాక అక్కడ జరుగుతున్న మాస్ కాపీయింగ్ కు ఆయన మద్దతు పలికినట్లు ఆయన పనితీరు ఉందని ఆరోపించారు. ఇటువంటి పద్ధతులకు విద్యార్థులను బానిసలు చేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేటు కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ స్థానిక నాయకులు వెంకటేష్, అర్జున్, చలపతి పాల్గొన్నారు.

నాటు తుపాకీ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : నాటు తుపాకీలు అమ్మిన వ్యక్తిని, కొనుగోలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు బుచ్చయ్యపేట ఎస్ఐ డి.ఈశ్వరరావు సోమవారం తెలిపారు. మండలంలోని కోమలపూడిలో నాటు తుపాకీతో వేటకు వెళుతున్న దాసరి సత్యారావు అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. తను విజయనగరం జిల్లా ఎల్.కోటకు మండలం గోలజంకు చెందిన మునిసిన సత్యనారాయణ అనే వ్యక్తి నుండి రూ.8000కు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు సత్యారావు, సత్యనారాయణను అరెస్టు చేసి, ఇరువురు పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బుచ్చయ్యపేట ఎస్ఐ డి ఈశ్వరరావు సోమవారం తెలిపారు.

నా భర్త మృతిపై అనుమానాలున్నాయి

పోలీసులకు ఫిర్యాదు చేసిన అల్లు అప్పారావు భార్య

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన క్రషర్ మెకానిక్ అల్లు అప్పారావు మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని మృతుడి భార్య దుర్గలక్ష్మి సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. క్రషర్ మెకానిక్ అల్లు అప్పారావు (39) పని కోసం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఈనెల 5న మారేపల్లి - తెనుగుపూడి రోడ్డులో అప్పారావు మృతదేహం కనిపించిన విషయం విధితమే. దీనిపై అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్సై డి నాగేంద్ర కేసు నమోదు చేశారు. వారం రోజులు తర్వాత తన భర్త మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని గ్రామస్తులతో కలిసి మృతుడు భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్థానిక ఇన్చార్జ్ ఎస్సై జి. నారాయణరావు తెలిపిన వివరాలు ప్రకారం.. అప్పారావు మృతి గురించి తెనుగుపూడి గ్రామానికి చెందిన సాలాది మాణిక్యం కుటుంబ సభ్యులకు తెలుసు. అప్పారావు చనిపోయిన తర్వాత కూడా సాలాది మాణిక్యం మారేపల్లి గ్రామం బీసీ కాలనీకి వచ్చి తిరిగి వెళ్తూ అల్లు అప్పారావును కళ్ళం దగ్గర దించుటకు వచ్చానని, గ్రామస్తులకు తప్పుడు సమాచారం ఇచ్చి మభ్యపెట్టడని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెరుకు తోటలోని శవం వద్దకు ట్రాక్టర్ ధమ్ము (ఇనుప) చక్రాలతో ట్రాక్టర్ తొట్టి వెళ్లినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించిన తర్వాత ఆ స్థలాన్ని ఆయిల్‌తో శుభ్రపరిచి ఉన్నారని ఫిర్యాదులో తెలిపారు. మృతదేహానికి కూడా నలుపు ఆయిల్ పులిమినట్లు ఉందని. మృతుడు అప్పారావు సాలాది మాణిక్యంతో నిరంతరం కలిసి ఉండేవాడని, మృతదేహం బయటపడినప్పుడు నుంచి గ్రామ గ్రామాల వారు పరామర్శించినప్పటికీ మాణిక్యం కుటుంబ సభ్యులు కనీసం మృతదేహాన్ని చూడడానికి రాకపోవడంతో బలమైన అనుమానం కలిగిందని పేర్కొన్నారు. దీనిపై సమగ్రమైన విచారణ చేపడితే తన భర్త మరణానికి గల కారణాలు తెలుస్తాయని దుర్గ లక్ష్మి ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు విస్తత దర్యాప్తు జరిపి తమకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కు వచ్చిన బంధువులు

ఘనంగా రంగనాథన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-సబ్బవరం

గ్రంథాలయ పితామహుడు డాక్టర్ విసిఆర్.రంగనాథన్ జయంతి వేడుకలు స్థానిక సబ్బవరం శాఖ గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటానికి గ్రంథాలయం అధికారి వి శిరీష పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగనాథన్ పుస్తకాలపై ఎంతో ఆసక్తి పెంచుకొని వాటి మీద దృష్టి పెట్టేవారని, ఆయన కృషి వలనే గ్రంథాలయాలు ఏర్పడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ దుర్గా, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకులు దినోత్సవం సందర్భంగా సోమవారం పద్మశ్రీ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఆర్.కృష్ణారావు రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ స్కూల్ విద్యార్థులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

ములగాడ : ఎస్ఆర్.రంగనాథన్ సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్.వెంకటరావు కోరారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా స్థాయి ఎస్ఆర్.రంగనాథన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిహెచ్.వెంకటరావు హాజరై మాట్లాడారు. లైబ్రరీ సైన్స్‌కు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ గుర్తింపు తెచ్చారన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ గ్రంథాలయాల అధికారులను ఆయన అవార్డులతో సత్కరించారు. మల్కాపురం శాఖా గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, ప్రముఖ కవి కె.సత్తిరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉపాధ్యక్షులు నూకరాజు, చోడవరం, సబ్బవరం, దేవరాపల్లి, గోపాలపట్నం, పెందుర్తి, పెదగంట్యాడ, మల్కాపురం, మహారాణిపేట, అల్లిపురం తదితర ప్రాంతాల గ్రంథాలయాధికారులు పాల్గొన్నారు.

పెందుర్తి : మండల పరిధి నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం షియాలీ రామామృత రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని లైబ్రరియన్స్ డే నిర్వహించారు. కళాశాల గ్రంథ పాలకులు కారుమూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జివి.ప్రదీప్‌వర్మ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. లైబ్రరి విధానంలో డిజిటలైజేషన్ అవలంభించాలని సూచించారు. రంగనాథన్ గుర్తుగా అధ్యాపకులకు పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమములో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.ప్రసాద్, డాక్టర్ డి.శాంతారావు, ఎఒ పి.సుబ్బరాజు, వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, లైబ్రరీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బవరంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం టౌన్ : లైబ్రేరియన్స్‌డే సందర్భంగా నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విశ్రాంత లైబ్రేరియన్స్ కె.త్రిమూర్తులు, అర్.కన్నబాబు, లైబ్రేరియన్ పి.దమయంతిలను సన్మానించారు. అనంతరం అర్.కన్నబాబు మాట్లాడుతూ రంగనాథన్ సేవానిరతిని, విధి నిర్వహణలో నిబద్ధతను కొనియాడారులైబ్రేరియన్ పి.దమయంతి మాట్లాడుతూ గ్రంథాలయాల అవసరం, ప్రాధాన్యత వివరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో వివిధ కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీలను నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో గొలుగొండ లైబ్రేరియన్ ఎన్.రాజబాబు, రోలుగుంట లైబ్రేరియన్ ఎస్.వరలక్ష్మి, మాకవరపాలెం లైబ్రేరియన్ వి.చంద్రకళ, కోటవురట్ల లైబ్రేరియన్ ఆర్.అప్పలనాయుడు, చదువరులు పాల్గొన్నారు,

జిఒ 117 రద్దు తరువాతే పని సర్దుబాటు

ఆనందపురంలో ఎంఇఒకు వినతిపత్రం ఇస్తున్నఫ్యాప్టో నేతలు

ఫ్యాప్టో ఆధ్వర్యాన నిరసన
అధికారులకు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆనందపురం : అసంబద్ధ విధానాలతో పని సర్దుబాటు బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో పిలుపుమేరకు సోమవారం మండలంలోని అన్ని ఎంఆర్‌సి కేంద్రాల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. జిఒ 117ను రద్దు చేసి, జిఒ 53 ప్రకారం సర్దుబాటు చేపట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఇఒ కె.గంగరాజుకు అందజేశారు. ఫ్యాప్టో నాయకులు టిఆర్.అంబేద్కర్, ఉప్పాడ రాము, గురుగుబిల్లి గంగాధర్, రమేష్ పాల్గొన్నారు.

భీమునిపట్నం : పాఠశాల విద్య పని సర్దుబాటు ప్రక్రియకు ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఫ్యాప్టో ప్రతినిధులు సోమవారం స్థానిక ఎంఇఒ ఎం.శివరాణికి ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. జిఒ 117, 128 ఆధారంగా గాకుండా 2020లో విడుదల చేసిన జిఒ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని కోరారు. సీనియారిటీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంకును పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పని సర్దుబాటు ప్రక్రియ మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

నక్కపల్లి : జిఒ 117 ను రద్దు చేయాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘం నేతలు డిమాండ్ చేశారు.సోమవారం ఎంఇఒ నరేష్ కు వినతిపత్రం అందజేశారు. జిఒ 117,128 ఆధారంగా పని సర్దుబాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దీనిపై ఎంఇఒ నరేష్ మాట్లాడుతూ సోమవారం జరగాల్సిన వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడిందని,17న నిర్వహిస్తామన్నారు .ఎంఇఒకు వినతిపత్రం అందజేసిన వారిలో ఫ్యాప్టో నేతలు సిహెచ్ అప్పలరాజు , ధవళ శాస్త్ర, మహేష్ పాల్గొన్నారు

అనకాపల్లి : ప్రభుత్వం జరుప తలపెట్టిన వర్క్ అడ్జస్ట్మెంట్‌ను వెంటనే నిలుపుదల చేయాలని ఫ్యాప్టో చైర్మన్ గొంది చినబ్బాయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫ్యాప్టో అనకాపల్లి జిల్లా నాయకులు సోమవారం బాయ్‌కాట్ నోటీసును డిఇఒ ఎం.వెంకటలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా చిన్నబ్బాయ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 117న రద్దు చేస్తేనే గాని ఈ పని సర్దుబాటుకు ఒప్పుకోమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక నష్టాలను సవరించకుండా అదే 117 జిఒ ద్వారా పని సర్దుబాటు చేయడం అనేది ఉపాధ్యాయ సంఘాలను హేళనచేయడమే అవుతుందని పేర్కొన్నారు. అందుకే దీనిని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.

అనకాపల్లిలో డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

117 జిఒ ద్వారా యుపి, ఎలిమెంటరీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పూర్తిగా నష్టపోయారని గుర్తు చేశారు. హైస్కూళ్లలో కూడా టీచర్, పీపుల్ నిష్పత్తిని అత్యధికంగా చూపించి ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించేశారని వాపోయారు. ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో తీవ్రమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ వై.సుధాకర్, కోశాధికారి పరదేశి, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ రవీంద్రబాబు, ధర్మారావు, వి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : ఉపాధ్యాయుల పని సర్దుబాటుకు విడుదల చేసిన జీవో నెంబర్ 58ని అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎంఇఒ బి.కాశీ విశ్వేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పని సర్దుబాటును మండల, డివిజన్ స్థాయిలకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎస్ దుర్గాప్రసాద్ మధు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల అనధికార విక్రయాలపై సమగ్ర దర్యాప్తు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పిల్లలను అనధికార విక్రయాలు జరుపుతూ ముఠా పట్టుబడిన నేపథ్యంలో విశాఖ నగర పోలీసులు వివిధ కోణాల్లో సూక్ష్మదృష్టితో దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ముఠా సభ్యుల నుంచి పోలీసులు స్వాధీన పర్చుకున్న ఐదు నెలల చిన్నారి వివిధ అనారోగ్య కారణాలతో కెజిహెచ్ పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న నేపథ్యంలో సోమవారం అక్కడికి వెళ్ళి చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యాధినేత డాక్టర్ చక్రవర్తి నుండి ఆరా తీశారు, చిన్నారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం వార్డు బయట మాట్లాడుతూ ఈ కేసును ఛేదించిన నగర టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తరపున అభినందించారు.ఈ వ్యవహారం వెనక ఎంతటివారున్నా వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాల్సిందేనని ఇప్పటికే నగర పోలీసులకు కమిషన్ తరపున ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అనధికార దత్తతలవల్ల జరిగే పరిణామాలు, శిక్షలు, అపరాధ రుసుములు పైనా, అధికారిక దత్తతలు శత శాతం ఉపయుక్త ప్రయోజనాలపైనా అలాగే కారా చట్టం నియమ నిబంధనలపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి నుండే అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ ధవళ భాస్కరరావు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు రమేష్, మమత, ఒన్ స్టాప్ సెంటర్ ప్రతినిధి శరణ్య, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కృషి

ప్రజాశక్తి -నక్కపల్లి : వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల సమస్యలను హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి ,నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌కు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు, భూసేకరణ ప్రభావిత గ్రామాల సర్పంచ్‌లు,రైతు నాయకులు, నిర్వాసితులు, మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. సోమవారం మండలంలోని చందనాడ గ్రామంలో తుఫాన్ రక్షిత భవనంలో నిర్వాసితులు సమస్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి జి.లక్ష్మణరావు హాజరయ్యారు

నక్కపల్లి మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ,వేంపాడు, డిఎల్ పురం రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు 5,500 ఎకరాలు భూములు సేకరించారని, జిరాయితీ భూములకు రూ.18 లక్షల నష్ట పరిహారం చెల్లించారని తెలిపారు. భూసేకరణ సందర్భంగా జరిగిన గ్రామ సభలలో ఆనాటి జిల్లా కలెక్టర్ ,ఏపీఐఐసీ అధికారులు, రెవెన్యూ అధికారులు 2013 భూ సేకరణ చట్టం అమలు చేస్తామని ప్రకటించినా అమలు చేయలేదన్నారు. ఆయా భూములకు 2016లో ప్రభుత్వం అవార్డు ప్రకటించారని,అవార్డు ప్రకటించి ఎనిమిదేళ్లు గడిచినా నేటికీ నిర్వాసితులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు .



వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు, నేతలు,నిర్వాసితులు

2013 భూ సేకరణచట్టం ప్రకారంభూములు స్వాధీనం చేసుకునే నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.15 లక్షల ప్యాకేజీ చెల్లించాలని, ఇల్లులు కోల్పోతున్న కుటుంబంలో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి రూ.25 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, జిరాయితీ భూములతో సమానంగా డిఫారం, సాగు భూములకు రూ.18 లక్షల రూపాయలు నష్టపరహారం చెల్లించాలని కోరారు. జిఒ 357 ప్రకారం కాకుండా జిఒ 268 ప్రకారం నష్ట పరిహారం పెంచి చెల్లించాలని కోరారు. డిఫారం ,సాగు భూములలో ఉన్న చెట్లు, ఇతర ఆస్తులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి 10 సెంట్లు ఇంటి స్థలం మెరుగైన పునరావాసం కోరిన చోట ఇవ్వాలని, ఆర్ కార్డులు ఇవ్వాలని కోరారు ఇండస్ట్రియల్ కారిడార్‌లో పర్యావరణానికి, ప్రజలకు ఆరోగ్యాలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్, ఫార్మా ,రసాయన కంపెనీలు నెలకొల్ప వద్దని కోరారు. మూలపర్ర, తమ్మయ్యపేట, తుమ్మల పేట గ్రామాల్లో గ్రామకంఠంలో ఇళ్ళు ను కూడా సేకరించి వారికి మెరుగైన పరిహారం, ప్యాకేజీ ఇవ్వాలని , చందనాడ గ్రామంలో దళితుల గుల్ల బట్టీలు,ఢి ఫారం భూములకు నష్టపరిహారం చెల్లించాలని,

రాజయ్యపేట, బోయపాడు, అమలాపురం గ్రామాలలో మత్స్యకారుల సొసైటీ భూములకు నష్టపరిహారం చెల్లించాలని,మత్స్యకారులకు వేట చేసుకుని జీవనోపాధి పొందడానికి ఫిషింగ్ జెట్టి నిర్మించాలని, దోనివానిలక్ష్మీపురం గ్రామంలో సర్వేనెంబర్ 85 లో పేదలు సాగు లో గల భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గ్రామాల వారీగా నిర్వాసితుల సమస్యలను హోంమంత్రి అనిత దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు దీనిపై వెంకటేష్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలను హోం మంత్రి అనిత దష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు నాయకులు టి.అప్పలస్వామి, బుచ్చిరాజుపేట గ్రామ సర్పంచ్ కె.శ్రీనువాసరావు, అమలాపురం సర్పంచ్ పి.శంకరరావు, నాయకులు కె.శ్రీనివాసరావు,ఆర్.గోవింద్, ఎస్.పెదకాపు, పుణ్యవంతుల బాబ్జీ,ఎ.అప్పలరాజు, ఎస్.గోవిందరావు పి.సత్తియ్య, పి.రాంబాబు, పి.గంగరాజు పాల్గొన్నారు.

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన

నర్సీపట్నంలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కళాశాల విద్యార్థులతో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి శ్రీకన్య కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్‌ఖాన్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడి తమ చదువు, భవిష్యత్‌ను పాడుచేసుకోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఒక్కసారి అలవాటు పడి బానిసలైన వారు వీటి కోసం ఎంతటి నేరాలు చేయడానికైనా వెనుకాడరన్నారు. మాదక ద్రవ్యాల నిరోధానికి ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్స్టెన్సెస్ చట్టం చేసిందన్నారు. ఇప్పటికే మత్తుకు బానిసలైన వారు డ్రగ్ అడిక్షన్ కేంద్రాలను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో జయరాం, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎంఇఒ నాగేంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మెట్టా ప్రభాకర్, అనిమిరెడ్డి శివకృష్ణ, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, వివిధ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

గొలుగొండ : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కృష్ణదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీహరి అన్నారు. సోమవారం కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. వాటి వల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అధ్యాపకులు, సచావాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గొలుగొండలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్

16 నుంచి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని ఈనెల 16వ తేదీ నుంచి వచ్చేనెల 25 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు .గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.గ్రామాల్లో సదస్సులు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు .ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

సిబిఎస్ఇ విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్ష

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి -నక్కపల్లి : సిబిఎస్ఇ విద్యార్థులకు ట్యాబ్స్ ను ఉపయోగించి ఆన్‌లైన్ పరీక్షలు ఈనెల 12 నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ నరేష్ తెలిపారు. సోమవారం రెసిడెన్షియల్, నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికా విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు .

ల్యాండ్ సీలింగ్ పట్టాలను పునరుద్ధరించాలి

మోకాళ్లపై దండాలు పెడుతూ రామన్న దొరపాలెం ఆదివాసీ గిరిజన రైతుల వినూత్న నిరసన

మోకాళ్లపై అధికారులకు మొక్కుతున్న బాధిత గిరిజనులు

ప్రజాశక్తి -కొత్తకోట: జగనన్న రీసర్వేలో ఆర్ఒఆర్ రికార్డులలో తొలగించిన ల్యాండ్ సీలింగ్ యాక్ట్ పట్టాలను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ రావికమతం మండలం టి అర్జాపురం శివారు రామన్న దొరపాలెం ఆదివాసి గిరిజనులు సోమవారం మోకాళ్లపై నిరసన తెలిపారు ఆదివాసీ.గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కె.గోవిందరావు, నాయకులు అప్పిలి దేముడు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టి కమిషన్ ఆదేశాలను జిల్లా కలెక్టర్ అమలు చేయాలన్నారు. రావికమతం మండలంలో నాన్ షెడ్యూల్ ఏరియాలో కొట్నాబెల్లి రెవెన్యూ పరిధిలో రామన్న దొరపాలెం. గదబపాలెంలో 30 కుటుంబాలు 35 ఎకరాల్లో జీడి మామిడి తోటలతో పాటు వరి పంట పొలాలను 40 ఏళ్ల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, వారికి 1988లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. గతంలో వెబ్ ల్యాండ్ రికార్డుల్లో అడంగల్ సాగుదారులుగా నమోదు చేశారన్నారు.

జగనన్న సమగ్ర భూ రీసర్వే లో వచ్చిన సర్వే బృందానికి.తన పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డులు. ఫోటోతో సహా అన్ని ఆధారాలు కూడా రెవెన్యూ అధికారికి సమర్పించామన్నారు. సర్వే చేసిన తర్వాత రెవిన్యూ రికార్డులలో తమకు ఇచ్చిన పట్టా భూములు వివరాలు లేకపోవడంతో బ్యాంకులలో ఋణం పొందలేక పోయామని వాపోయారు. గత ఫిబ్రవరి 2న ఎస్టి కమిషన్ చైర్మన్ శంకరరావు కు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్‌ను దర్యాప్తు చేయాలని ఆదేశించారన్నారు. ఈ విషయంపై రావికమతం తహసిల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి మార్చి 14 న సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని నివేదిక అందజేశారన్నారు. ఐదు నెలలు గడుస్తున్నా, గిరిజనులకు రద్దయిన పట్టాలు పునరుద్ధించక పోవడంతో ప్రస్తుతం జరుగుతున్న ఈ క్రాప్ నమోదు కాలేదన్నారు. బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవ సాయ పెట్టుబడుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీలతో అప్పులు చేస్తున్నామని వాపోయారు.. ఇప్పటికైనా జిల్లా జాయింట్ కలెక్టర్ తమ భూములు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

అలాగే ఇదే మండలం కవ్వుకుంట రెవిన్యూ పరిధిలోకూడా 40ఏళ్లగా 28 మంది ఆదివాసి గిరిజనుల సాగులో ఉన్న డి పట్టా భూములను జగనన్న రీ సర్వేలో ఆర్ఓఆర్ రికార్డుల నుండి తొలగించారన్నారు.

రెవిన్యూ రికార్డుల్లో పట్టాదారులుగా లేని వారికి స్థానిక రెవెన్యూ అధికారులు అప్పటి అధికార పార్టీ నాయకుల అండతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కుమ్మక్కుతో ఆదివాసి భూములలో 10 మందికి కొత్తగా పట్టాలు మంజూరు చేశారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా రెవిన్యూ సర్వేలో జరిగిన అక్రమాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీములు పంపించి ప్రతి లబ్ధిదారులను పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అయినప్పటికీ అక్రమ పట్టాలు రద్దు చేయలేదని ఆందోళ న వ్యక్తం చేశారు.ఈనెల 16వ తేదీ నుండి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని నాన్ షెడ్యూల్ ఆదివాసి రెవెన్యూ గిరిజన గ్రామాల్లో ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్ హాజరుతో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో గిరిజన నాయకులు అప్పిలి దేవుడు, ఆదివాసి గిరిజన మహిళలు నందిలా చిన్నమ్ములు నీలాపు నరసమ్మ పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి వినతి


తహశీల్దార్‌ను కలిసిన చెట్టుపల్లి ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్‌ను మండలంలోని చెట్టుపల్లి గ్రామ ప్రజా సంఘాల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. తహశీల్దార్ స్పందించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఇసుక, ఇతరత్రా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, కాపు సంఘం మండల అధ్యక్షులు ఇన్నం రమణ, భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు, ట్రేడ్ యూనియన్ నాయకులు మోపాడా సత్యప్రసాద్ ఉన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

పారిశుధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని గుండుపాల పంచాయతీలో సోమవారం సర్పంచ్ జాగు రాజురామకృష్ణ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. మురుగునీటి కాలువల్లో పూడికతీతలు తీయించారు. గ్రామంలో చెత్త చెదారాన్ని ఎత్తివేశారు. ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కోరారు. ప్రజల సహకారంతోనే పారిశుధ్య పరిరక్షణ సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యల్.నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

వర్షంతో వరినారుకు ఊపిరి

చీడికాడలో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి- చీడికాడ : సోమవారం కురిసిన వర్షంతో రైతులకు ఊరట లభించింది. చీడికాడ మండల కేంద్రం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా సోమవారం సాయంత్రం కురిసిన వర్షంతో రైతులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సాగునీరు అందుబాటులో లేకపోవడంతో వరినారు సిద్ధంగా ఉన్నప్పటికీ దమ్ములు జరగక, వరినాట్లు వేయలేకపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇదే సమయంలో కొన్నాళ్లుగా వర్షాలు లేకపోవడంతో వరినారు ఎండిపోయే పరిస్థితి ఉంది. అంతేకాక కొన్నాళ్లుగా సాగునీరు అందుబాటులో ఉన్న పొలాల్లో వేసిన వరినాట్లు సైతం వర్షాలు లేక సాగునీరు కరువై కొనవాడిపోతుండడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షం వరినారు మళ్ళ, నాట్లుకు ఊపిరిపోసిందని రైతులు అంటున్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ హరిందర ప్రసాద్

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : మీ కోసం కార్యక్రమం ద్వారా ఇంటెన్సిఫైడ్ ఐఇసి ప్రచారాన్ని జిల్లాలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారం నుంచి అక్టోబర్ 12 వరకు 8 వారాల పాటు డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం.ఒక్కో వారం ఒక్కో నినాదంతో ప్రచారం చేస్తుందన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎయిడ్స్ నియంత్రణ విభాగం రూపొందించిన మీ కోసం వాల్‌పోస్టర్‌ను, మీకు తెలుసా..?లోగోను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరికీ అవగాహనా కల్పించాలన్నారు గ్రామీణప్రాంతాల్లో కళాజాతాలు, అర్బన్ ప్రాంతాల్లో ర్యాలీలు ఇతరత్రా కార్యక్రమాలను చేపట్టి అవగాహన కల్పించాలని, ఇందులో అందరినీ భాగస్వాములను చేయాలని కోరారు. స్వచ్ఛందసంస్థల సహకారంతో సెక్స్ వర్కర్లకు, డ్రైవర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు..జిల్లాలోని హాట్ స్పాట్స్ ను గుర్తించి, హెచ్ఐవి, ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై వివరించాలని సూచించారు. ఎస్‌హెచ్‌జిలకు, పాఠశాల, కళాశాల, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్ విద్యార్థులకు అవగాహనా కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ పి. జగదీశ్వరరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ పూర్ణేంద్ర బాబు, డిఇఒ ఎల్.చంద్రకళ, డిఆర్‌డిఎ పీడీ ఎం.శోభారాణి, ఐసిడిఎస్ పీడీ జి.జయదేవి, బిసి, ఎస్‌సి సంక్షేమ శాఖాధికారులు కె.శ్రీదేవి, కె.రామారావు పాల్గొన్నారు.

20న నులిపురుగుల నివారణ దినోత్సవం

శతశాతం డీవార్మింగ్ లక్ష్యం : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : . జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఈ నెల 20న డీవార్మింగ్, 28న మ్యాపప్ డే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. వీటిపై అంగన్వాడీ కేంద్రాలు, అన్ని పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముందుగా అవగాహనా కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపైకలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 1 నుంచి 19 ఏళ్ల లోపు 5,20,891 మంది విద్యార్థులున్నారని, వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించి, శత శాతం లక్ష్యాలను సాధించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో 98 శాతం లక్ష్యాలు సాధించారని,ప్రస్తుతం శత శాతం లక్ష్యం కావాలన్నారు. ఈ మేరకు 6 లక్షల మాత్రలను సిద్ధం చేశారన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ పి. జగదీశ్వరరావు, డిఇఒ ఎల్.చంద్రకళ, డిఆర్‌డిఎ పిడి ఎం.శోభారాణి, ఐసిడిఎస్ పిడి డాక్టర్ జి.జయదేవి, బిసి సంక్షేమం,సాంఘిక సంక్షేమ శాఖాధికారులు కె.శ్రీదేవి, కె.రామారావు,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భూపట్టాల సమస్యను పరిష్కరించండి


పంచకర్లకు వినతిపత్రం అందజేసిన కృష్ణదేవిపేట రైతులు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని కృష్ణదేవిపేట చెందిన రైతులు ఆదివారం మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కలిశారు.30 ఏళ్ల క్రితం 30 మంది రైతులకు ఒక్కొక్కరికి 50 సెంట్లు చొప్పున పట్టాలు ఇచ్చారని, కానీ రైతులు సాగులో ఉన్న భూమిని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా కొంతమంది కాజేయాలని చూస్తున్నారని సహదేవుడు తదితరులు రమేష్‌బాబు దృష్టికి తీసుకువెళ్లారు. రైతులు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిందన్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబులకు వినతిపత్రాలను అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే పంచకర్ల స్పందిస్తూ, ఈ సమస్యను నర్సీపట్నం ఎమ్మెల్యే శాసనసభాపతి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుంపలపూడి సహదేవుడు, జిల్లా కమిటీ సభ్యులు ఊడి చక్రవర్తి,పంచద హరినాథ్, అల్లాడ సురేష్, లింగంపేట ఉప సర్పంచ్ జనసేన లంక సత్యనారాయణ, కృష్ణదేవిపేట జనసేన నేతలు పాతాళ శివ, ఈర్ని చిన్ని, గుడివాడ శివాజీ, యర్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

నగర పరిధిలో టోల్ గేట్లు వద్దు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: నగర పరిధిలో టోల్‌గేట్లు ఏర్పాటు చేయవద్దని సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి ఆటో అండ్ మోటారు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఎపి ఆటో అండ్ మోటారు వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐటియుసి)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వామనమూర్తి మాట్లాడుతూ, అగనంపూడి వద్ద ఉన్న టోల్ గేట్‌ను పూర్తిగా తొలగించాలని, అలాగే ఆర్‌టిసిబస్సులలో ఉచితంగా మహిళల ప్రయాణం వల్ల ఆటోలకు జరిగే నష్టాన్ని ప్రభుత్వమే భర్తీ చేయాలని, దీనికి ప్రత్యామ్నాయం చూపాలని కోరారు ఆటో వాహనాలపై జరిమానాలు పెంచే జిఒ21ని రద్దు చేయాలని, ఆటో డ్రైవర్లకు పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.